నేటి దినపత్రిక
సూర్య
17వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,27 ఫిబ్రవరి 2024



# స్పందన దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారం

**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్పందన అర్జీలకు వేగంగా స్పందించి చక్కటి పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేటులోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా స్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ గాంధీ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలి స్పందన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తూ ఫిర్యాదు దారులకు భరోసానిచ్చారు.

సోమవారం స్పందన కార్యక్రమంలో 237 అర్జీలు అందాయి.స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి. శివనారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు, జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి కానాల సంగీత్ మాధుర్,జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్. అప్పారావు, డియస్పి వి.నారాయణస్వామి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.







## నేడు ఏలూరులో బిజెపి బూత్ స్థాయి

# కార్యకర్తల సమ్మేళనం

**హాజరుకానున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పురంధేశ్వరి**
**సభా ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలించిన సంఘటన్ మంత్రి మధుకర్ జి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి 'గారపాటి'**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మంగళవారం ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న భారతీయ జనతా పార్టీ గోదావరి జోనల్ బూత్ స్థాయి కార్యకర్తల సమ్మేళనంకు ముఖ్యఅతిథిగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరు కానున్నారు. సార్వత్రిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో ఏలూరులో నిర్వహిస్తున్న బిజెపి సభను విజయవంతం చేయడానికి నాయకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం ఇండోర్ స్టేడియంలో సభ ఏర్పాట్లను రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌జి,రాష్ట్రప్రధానకార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి,గోదారిజోనల్‌ఇంచార్జ్‌సాగికాశీవిశ్వనాథరాజు,రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ, రాష్ట్రకార్యవర్గ సభ్యులు అంబికా కృష్ణ, జిల్లా ఇంచార్జ్ నరేంద్ర ప్రకాష్, జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ తదితరులు పరిశీలించారు. అనంతరంగారపాటి సీతారామాంజనేయ చౌదరిమీడియాతోమాట్లాడుతూరాబోయే ఎన్నికలకు బిజెపికార్యకర్తలనుసమాయత్తం చేసేందుకు గోదావరి జోన్‌లోని కాకినాడ,రాజమండ్రి,అమలాపురం, ఏలూరు నరసాపురం పార్లమెంట్ పరిధిలో గల బూత్ స్థాయి కార్యకర్తలతో ఈ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని,రాబోయే ఎన్నికలకు సన్నద్ధం చేయడమేలక్ష్యంగా సమావేశాన్నిఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ సభకు పదివేల మందికి పైగా బూత్‌స్థాయి కార్యకర్తలు హాజరుకానున్నారు. కేంద్రరక్షణ మంత్రిపర్యటనకు ఎటువంటి అవాంతరాలు లేకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

## 28న జరిగే టిడిపి - జనసేన

# ఉమ్మడి సభకు పేరు 'జెండా'

**జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల, మాజీ మంత్రి పుల్లారావు, ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల, బొలిశెట్టి శ్రీనివాస్, వలవల బాబ్జి**







**పెంటపాడు,మేజర్‌న్యూస్:** ఈనెల28న తాడేపల్లి గూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం ప్రత్తిపాడు హైవేలోజరగనున్నజనసేన తెలుగు దేశం ఉమ్మడి సభకు జెండా అని నామకరణం చేశామని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పొత్తుల్లోభాగంగా జనసేన టిడిపి అభ్యర్థులను ప్రకటించిన అనంతరం జరిగే తొలి సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సభకు ఎంతమంది తరలివచ్చిన ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకముల ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సభ ద్వారా వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడుదామని పిలుపునిచ్చారు. అనంతరం జనసేన, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి సమావేశం జరగబోవు సభ స్థలికి తాడేపల్లిగూడెం పార్టీ ఇంచార్జ్‌బొలిశెట్టి శ్రీనివాసు సభా స్థలిని పరిశీలించి తగిన ఏర్పాట్లు దగర ఉండి చేస్తున్నారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ న్యాయవాదులు బొలిశెట్టి శ్రీనివాసుని మర్యాద పూర్వకంగా కలిసి తమ మద్దతు తెలియచేసారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాసు మాట్లాడుతూ 28న తేదీన జరగబోవుజనసేనతెలుగుదేశం పార్టీలఉమ్మడి సమావేశానికిలక్షలాది మంది జనసైనికులు, వీరమహిళలు, తెలుగు దేశ పార్టీ శ్రేణులు వివిధ జిల్లాలు నుంచి తరలి వస్తారనీ సభ సమావేశానికి విచేయుచున్న కార్యకర్తలకు శ్రేణులకుతగిన సౌకర్యాలు కల్పిస్తున్నా మని జనసేన పార్టీ తాడేపల్లిగూడెం బొలిశెట్టి శ్రీనివాస్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఉభయగోదావరి జిల్లాజనసేనఅధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు,శాసన సభ్యులు నిమ్మలరామానాయుడు,బొలిశెట్టి శ్రీనివాస్, వలవల బాబ్జి,కందుల దుర్గేష్,బొమ్మిడినాయకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోజుకో మలుపు తిరుగుతున్న 'దేశం' రాజకీయం

**– నూజివీడు నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ**
**: ముద్దరబోయిన**



**నూజివీడు, మేజర్ న్యూస్ :** నూజివీడు తెలుగుదేశం రాజకీయం రోజుకు మలుపు తిరుగుతుంది. నిన్న మొన్నటి వరకు పార్టీలో టికెట్ల కోసం సిగ పట్లు పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో పెనమలూరు వైసీపీ ఎమ్మెల్యే పార్థసారథి నూజివీడు తెలుగుదేశం టిక్కెట్టును తన్నుకు పోయారు. దీనిపై ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాడేపల్లిలో ముఖ్యమంత్రితో కలిసి చర్చించడంతో ఆగ్రహించిన టిడిపి అధిష్టానం ముద్రబోయిన వెంకటేశ్వరరావుని నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతల నుంచి తప్పించి,వైసీపీ నుంచి వచ్చిన ఎమ్మెల్యే పార్థసారథికి బాధ్యతలు అప్పగించారు. దీంతో తెలుగుదేశం పార్టీకి ఇటీవల రాజీనామా చేసిన మాజీ శాసనసభ్యులు ముద్రబోయిన వెంకటేశ్వరరావు త్వరలో జరగనున్న ఎన్నికలలో నూజివీడు నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా దిగుతున్నట్లు ఆదివారం రాత్రి ప్రకటించారు. ముఖ్యమంత్రిని కలిసిన అనంతరం ముద్ర బోయిన వైసీపీ తరపున పాత నియోజకవర్గమైన గన్నవరం లేదా మైలవరంలో వైసీపీ తరపున పోటీ చేస్తారని ప్రచారం జరిగింది.

ఎక్కడైతే గత పదేళ్లుగా పనిచేశానో అక్కడే ఎన్నికల్లో అమీతుమీ తెలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. ముసునూరు మండలం సూరేపల్లి గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు. ముసునూరు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న యాదవ సంఘం నాయకులతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. నూజివీడు సీటు తనకే కేటాయిస్తున్నట్లు సాక్షాత్తు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పలుమార్లు స్పష్టం చేశారని,తీరా టిక్కెట్ తనకి ఇవ్వకుండా వైసిపికి చెందిన పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారధికి ఇచ్చారని చెప్పారు. పార్టీలో తనకు జరిగిన అన్యాయాన్ని వీరికి వివరించారు.

# టిడిపిలో చేరిన పార్థసారథి



**నూజివీడు, మేజర్ న్యూస్ :** నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా పార్టీ అధిష్టానం ప్రకటించిన ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి సోమవారం అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరకపోయినప్పటికీ పార్థసారధికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించడంతోపాటు, టిడిపి తొలి జాబితాలో టికెట్టు ప్రకటించారు.

అనంతరం ఆయన పార్టీలో చేరారు.పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పార్థసారథికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును పార్థసారథి కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. పార్థసారథి వెంట నూజివీడు నియోజకవర్గం పరిధిలోని 4 మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులు ప్రతి శుక్రవారం అందుబాటులో ఉండాలి

**మధ్యాహ్నం 3.00 గంటల నుంచి**
**సాయంత్రం 6.00 గంటల వరకు తమ కార్యాలయాల్లో ఉండాలి**
**ప్రజల నుంచి వినతులు స్వీకరించాలి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలోని ఆయా శాఖలపరంగా ఉన్న సమస్యలను పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు తమ తమ కార్యాలయాల్లో అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ ఆదేశించారు. ఈమేరకు జిల్లా అధికారులకు సోమవారం సర్క్యులర్‌ను జారీచేశారు. సంబంధిత ప్రజల నుంచి స్వీకరించిన వినతులకు పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఇందు కోసం ప్రత్యేక రిజిష్టర్‌ను నిర్వహించాలన్నారు. సంబంధిత వినతులపై తీసుకున్న చర్యల నివేదికను ప్రతి సోమవారం నిర్వహించే జగనన్న స్పందన కార్యక్రమంలో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏ ఒక్కరూ ఈవిషయంలో ఫిర్యాదు చేసేందుకు ఆస్కారం లేకుండా సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు.

# జగనన్నకు చెబుదాం-స్పందనలో 218 అర్జీలు

**– సంతృప్తికరమైన రీతిలో పరిష్కరించాలి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన ధరఖాస్తులకు నాణ్యతగా పరిష్కారం చూపించడంతోపాటు సకాలంలో అర్జీలను పరిష్కరించడం ధ్యేయంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి,డిఆర్ఓ పుష్పమణి,హౌసింగ్ పిడి కె. రవికుమార్, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, సమగ్రశిక్షా అభియాన్ పివో బి.సోమశేఖర్,ఆర్డివో ఎన్ఎస్ కె.ఖాజావలికలిసికలెక్టర్‌ప్రసన్న వెంకటేష్ అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 218 అర్జీలుఅందాయన్నారు.కొయ్యలగూడెం మండలం పొంగులూరు కు నాగేశ్వరరావు తమ భూమిని రీసర్వే చేయించి హద్దులు కేటాయించాలని అర్జీ అందజేశారు. చింతలపూడి మండలంకు చెందిన వెంకటేశ్వరరావు తమ భూమి ఆన్‌లైన్ అవ్వడంలేదని అన్‌లైన్లో వచ్చేలాగా చేయుమని కోరుతూ అర్జీ అందజేశారు. భోగాపురంకు చెందిన నవ్య జగనన్న కాలనీలో తమ ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తమ పేరు కనిపించడంలేదని కావున ఆన్‌లైన్లో తమ పేరు వచ్చేలాగా చేయాలని అర్జీ అందజేశారు.బుట్టాయిగూడెం మండలం బండార్లగూడెంకు చెందిన రాంబాబు తమ భూమిని గంగరాజు అనేవ్యక్తి అక్రమంగా ఆక్రమించాడని కావున విచారణ,సర్వే చేపట్టి తమ భూమిని తమకు అప్పగించవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు. కార్యక్రమం లో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య -గొంతుకోసి చంపిన దుండగులు








**ఇంటి పరిసరాల్లో తిరిగిన పోలీస్‌జాగిలం**
**-రంగంలోకి దిగిన క్లూస్ టీం**

**పోలవరం,మేజర్‌న్యూస్:** పచ్చనిపంటపొలాలతోప్రశాంతతకు మారుపేరుగా ఉన్న ఏలూరు జిల్లా పోలవరం ఇటీవల దారుణ హత్యలతో మరుభూమిగా మారుతూ ప్రజల్ని భయ భ్రాంతులకు గురి చేస్తుంది. ఆదివారం రాత్రి పోలవరం మండలం పోలవరం పం చాయతీ కొత్త రామయ్యపేటలో ఒకమహిళనుగుర్తు తెలియని దుండగులు గొంతుకోసి చంపినసంఘటనతోపోలవరం ప్రజలుఒక్కసారిఉలిక్కిపడ్డారు. పోల వరం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కొత్తరామయ్య పేట పునరావాస కాలనీకి చెందిన మేడూరి దుర్గ (38) వ్యవసాయ కూలి పనుల కూలీలకు మేస్త్రిగా పని చేస్తూ గ్రామంలో కూలీలను ఇతర గ్రామాలకు కూలి పనులకు తీసుకెళుతూ ఉండేది. ఆదివారంతనఇంటివద్ద కొందరు కూలీలకు కూలిపనులకు సంబందించిన కూలి సొమ్ములు ఇచ్చిం ది. మిగిలిన సొమ్ములు ఇంట్లో బీరువాలో దాచింది. భర్త, కొడుకు బయటకు వెళ్ళిన తర్వాత కొడుకు రాత్రి సుమారు 8.30 గంటలకు ఇంటికి తిరిగి రాగా వాకిట్లో రక్తపు మడుగులో విగత జీవిగా పడి ఉండడం, బీరువాలో ఉండవలసిన నగదు మాయమైన సంగతితనతండ్రికి తెలపడంతో,ఈవిషయంపై మృతురాలి భర్త మేడూరి ముత్యాలరావు పోలీసులకు సమాచారం అందించగా డిఎస్పీ ఎన్ సురేష్ కుమార్ రెడ్డి,సీఐగుమ్మళ్ళమధుబాబు,ఎస్సైతనసిబ్బందితో సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు. కూలి పనుల సొమ్ముల విషయం తెలిసిన వారే ఈ దుశ్చర్యకు పాల్పడి ఉం టారనే కోణంలో పోలీసులు భావిస్తున్నారు. ఈ సంఘటనపై ఏలూరు జిల్లా కేంద్రం నుండి పోలీస్ జాగిలాలను, క్లూస్ టీం, ఫోరెనిక్స్ నిపుణులను రప్పించి పోలీసులు విచారణ చేపట్టారు. పోలీస్ జాగిలం ఇంటి పరిసరాల చుట్టూ, సమీపంలో మామిడితోటలో మాత్రమే తిరుగుతూ ఉండడం పట్ల పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలవరం ప్రభుత్వ సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలి పారు. సంఘటనా ప్రాంతంమృతురాలిబంధువుల రోదనలతో విషాదభరితంగా మారింది.

## జనసేనలో చేరిన మాజీ మంత్రి కొత్తపల్లి



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో సోమవారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీలో చేరారు. పవన్ కళ్యాణ్ కొత్తపల్లికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ సుబ్బారాయుడు లాంటి రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తులు జనసేనలో చేరడం పశ్చిమగోదావరి జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. సుబ్బారాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు ప్రభుత్వంలో విద్యుత్ శాఖ మంత్రిగా, ఎంపీగా పని చేశారు. ప్రజారాజ్యం, కాంగ్రెస్, వైయస్సార్ పార్టీల్లోనూ కీలకంగా వ్యవహరించారు. అనంతరం వైసీపీలో చేరి గడచిన ఎన్నికల్లో ముదునూరి ప్రసాదరాజు విజయానికి కృషి చేశారు. జిల్లా కేంద్రం విషయంలో ముదునూరితో విభేదించి వైసీపీ పార్టీకి దూరమయ్యారు. అప్పటినుండి తటస్థంగా ఉంటూ, ఇటీవల జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ప్రకటించినట్లుగానే పార్టీలో చేరారు. పార్టీ బలోపేతానికి, అభ్యర్థుల విజయానికి కృషి చేయవలసిందిగా పవన్ కళ్యాణ్ కోరినట్లు కొత్తపల్లి తెలిపారు.

## సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**– డిప్యూటీ సీఎం కొట్టు**



**పెంటపాడు,మేజర్‌న్యూస్ :** ప్రతి పేద కుటుంబానికి మేలు చేస్తున్న ఈ సంక్షేమ ప్రభుత్వాన్ని మరొకసారి ఆశీర్వదించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న అనేక పథకాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించారని మంత్రి కొట్టు పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో సోమవారం ఆయన సకల జన సమ్మేళన యాత్ర నిర్వహించారు.

పెంటపాడు మండలంలోని వల్లూరుపల్లి, దర్శిపర్రు, కే.పెంటపాడు, ముక్తేపురం, ఆకుతీగపాడు, చింతపల్లి, కోరుమిల్లి, అల్లంపురం గ్రామాలతో పాటు తాడేపల్లిగూడెం మండలంలోని కృష్ణయ్యపాలెం గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలను మంత్రి కొట్టు ప్రారంభించారు. వివిధ గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అందరికీ మేలు చేసే మంచి పరిపాలనను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్,యువ నాయకులు కొట్టు విశాల్,కైగాల శ్రీనివాస్, గుండుమోగుల సాంబయ్య,కట్టుబోయిన కృష్ణ ప్రసాద్ భావన ధాన్యలక్ష్మి సత్యనారాయణ, కైగాల గణపతి, మునగాల బాబ్జి, సంపత్ రావు కృష్ణారావు,చెన్న జనార్ధన్ రావు, మైలవరపు పెదబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ చోడగిరి చినబాబు, ఎంపీటీసీలు రెడ్డి సూరిబాబు, పొట్ల ఏడుకొండలు,కె.పెంటపాడు సర్పంచ్ పీతల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
మంగళవారం
27 ఫిబ్రవరి 2024




# 10 పరీక్షలకు ఆర్టీసీ ఉచిత సర్వీస్

**– ప్రజా రవాణా అధికారి వీరయ్య చౌదరి**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** మార్చి 18 నుండి నిర్వహించే 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని,విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నామని జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ.వీరయ్య చౌదరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ఇంటి వద్ద నుండి పరీక్ష కేంద్రం వరకు అన్ని పల్లెవెలుగు,అల్ట్రా పల్లెవెలుగు బస్సులలో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు కేవలం హాల్ టికెట్‌ను చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకుని పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచి ఉత్తీర్ణులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

# అపరిచితుల మాటలు నమ్మొద్దు : జిల్లా ఎస్‌పి



**ఏలూరు క్రైమ్,మేజర్‌న్యూస్ :** అపరిచితుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్‌పి డి మేరీ ప్రశాంతి హెచ్చరించారు. ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమమును నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదిదారులు వచ్చి జిల్లా ఎస్‌పికి పిర్యాదులు అందజేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన సుమారు 50 ఫిర్యాదులన్నింటి పై సత్వరమే చట్ట ప్రకారం ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాటలాడి ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్‌పి సోషల్ మీడియా మాధ్యమాలలో అపరిచితులు పంపే మెసేజ్లు, లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. ఓటిపి నంబర్‌ను తెలప వద్దన్నారు.

# జగన్ సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**– సకల జన సమ్మేళన యాత్రలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ**



**పెంటపాడు, మేజర్ న్యూస్** ప్రతి పేద కుటుంబానికి మేలు చేస్తున్న ఈ సంక్షేమ ప్రభుత్వాన్ని మరొకసారి ఆశీర్వదించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయశాఖమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ గెలవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అనేక పథకాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించారని మంత్రి కొట్టు పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో సోమవారం ఆయన సకల జన సమ్మేళన యాత్ర నిర్వహించారు.

పెంటపాడు మండలంలోని వల్లూరుపల్లి, దర్శిపర్రు, కే.పెంటపాడు, ముక్తేపురం, ఆకుతీగపాడు, చింతపల్లి, కోరుమిల్లి, అల్లంపురం గ్రామాలతో పాటు తాడేపల్లిగూడెం మండలంలోని కృష్ణయ్యపాలెం గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలను మంత్రి కొట్టు ప్రారంభించారు. వివిధ గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అందరికీ మేలు చేసే మంచి పరిపాలనను అందిస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి ఎంతో మేలు చేస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని నిలబెట్టుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందన్నారు. పథకాలన్నీ ఇలాగే కొనసాగాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రెండు లక్షల 55 వేల కోట్ల రూపాయల మొత్తాన్ని సీఎం జగన్ నేరుగా బటన్ నొక్కి పేదల ఖాతాలలో జమ చేశారు అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ డబ్బంతా ఏమయిపోయిందని ఆయన ప్రశ్నించారు. పొరపాటున ఆదమరిచి ప్రతిపక్ష పార్టీలకు ఓటేస్తే పథకాలన్నీ రద్దయిపోతాయని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమాల లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాస్, తాడేపల్లిగూడెం ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, యూత్ లీడర్ కొట్టు విశాల్, దర్శిపర్రు సొసైటీ చైర్మన్ గుండుమోగుల సాంబయ్య, కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, మండల పార్టీ మహిళా ప్రెసిడెంట్ భావన ధాన్యలక్ష్మి సత్యనారాయణ, రావిపాడు సొసైటీ చైర్మన్ కైగాల గణపతి, మునగాల బాబ్జి,సంపత్రావు కృష్ణారావు, చెన్న జనార్దన్ రావు, మైలవరపు పెదబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ చోడగిరి చినబాబు, ఎంపీటీసీలు రెడ్డి సూరిబాబు, వల్లూరుపల్లి సర్పంచ్ దంగేటి రామారావు, కే.పెంటపాడు సర్పంచ్ పీతల సత్యనారాయణ,పెంటపాడు మండలం యూత్ ప్రెసిడెంట్ కొవ్వూరి భాస్కర్ రెడ్డి, పెంటపాడు గ్రామ ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, నల్లిమిల్లి అంజిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీల చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలకు

# ప్రారంభోత్సవాలు

**అతిథులుగా ఎంపీ కోటగిరి,ఎమ్మెల్యే బాలరాజు,ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్యలక్ష్మి హాజరు**



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** టి.నరసాపురం మండలంలో పలు నూతన సచివాలయ భవనాలతోపాటు హెల్త్ క్లినిక్ లు ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్, శాసన సభ్యులు తెల్లం బాలరాజు, నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త తెల్లం రాజ్యలక్ష్మితో కలిసి ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త కారుమూరిసునీల్ కుమార్ ప్రారంభించారు.అనంతరం జగ్గవరం మాజీ సొసైటీ అధ్యక్షులు దివంగత వెలిది కృష్ణమూర్తి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. సొసైటీ జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంజిమాల దేవి, జెడ్పీటీసీ సామంతపూడి సూరిబాబు, కె.జగ్గవరం పీఏసీఎస్ ఛైర్మన్, వై. యస్. ఆర్. సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి మధు,మండల కన్వీనర్ శీను రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న ఆలయం హుండీ లెక్కింపు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ హుండి లెక్కింపు సోమవారం ఉదయం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు తో ప్రమోద కళ్యాణ మండపంలో హుండీ లె క్కించ గా 28 రోజులకు గాను భక్తులు సమర్పించిన నగదు రూపేణా రూ 2 కోటి 39 లక్షల 33వేల 108 లు, కానుకలు రూపేనా బంగారం 424 గ్రాములు, వెండి 5 కేజీల 674 గ్రాములు, అలాగే విదేశీ కరెన్సీ కూడా లభ్యమైనట్లు ఆలయ ఈ ఓ వేంద్ర త్రినాథరావు తెలిపారు.ఈ క్రమంలో ఆలయ ఏఈవో లు, సూపర్నెంట్ లు, అన్ని విభాగాల సిబ్బంది, సేవకులు, పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ సేవలపై విస్తృత అవగాహన కల్పించాలి

**– జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో బ్యాంకింగ్ సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి తెలిపారు.ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన 3 రకాల వాల్ పోస్టర్లను సోమవారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల లబ్ధిని నిరుపేదల బ్యాంకు ఖాతాలో జమ చేయుటలో బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థిని,విద్యార్థులకు, చిన్నచిన్న వ్యాపారులకు, రైతులకు రుణాలు ఇచ్చుటలోబ్యాంకుఅధికారులు స్నేహపూర్వకంగా వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. అవగాహన కార్యక్రమాలు ఈ నెల 26వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు వారంరోజులుపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకులలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా వార్డు గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్. అప్పారావు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు ఏ.నాగేంద్ర ప్రసాదు,డియస్పి వి.నారాయణ స్వామి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు,వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గా ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభం నోచుకోని పార్కు పట్టించుకోని అధికారులు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు పట్టణంలో ఆహ్లాదకరంగా ఉండే పార్కులు మూడు, శంభుని చెరువుగట్టు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సుందరీకరణ చేశారు, రెవెన్యూ కార్యాలయం పక్కన రామగుండం పార్కు పనులన్నీ పూర్తయినప్పటికీ ప్రారంభం కాకపోవడంతో అనేకమంది చిన్నారులు పర్యటకులు తల్లిదండ్రులు వచ్చి వెలుగు తిరుగుతున్నారు, ఆదివారం సమయాలోనైనా తెరిచినట్లయితే కాసేపు సేద తీరడానికి బాగుంటుందని పలువురు కోరుకుంటున్నారు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకునే ఇప్పటికైనా పార్కు జరిపించాలని కోరుతున్నారు, మూడవ పార్కు లజపతిరాయ్ పేట నందు గలదు ఇది పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది,

# షార్ట్ సర్క్యూట్‌తో బైక్ దగ్ధం



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** మండలంలోని గుండుగోలు కుంట గ్రామం వద్ద రామిశెట్టి హరీష్‌కు చెందిన బైక్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. సోమవారం ఉదయం చిన్న వెంకన్న దర్శనార్థం విచ్చేసి అనంతరం తన స్వగ్రామమైన వడ్లపట్ల గ్రామానికి తిరుగు వెళుతున్న సమయంలో బైక్ నుంచి ఒక్కసారిగా పొగలు రావడంతో హరీష్ బండి స్టాండ్ వేసి మంటలు ఆర్పిఏందుకు ప్రయత్నించిన అప్పటికే బైక్ పూర్తిగా దగ్ధమై నట్లు గ్రామస్తులు తెలిపారు.

## 28న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

**జనసేన సమన్వయ కర్త బివి రావు పిలుపు**






**కైకలూరు, మేజర్‌న్యూస్ :** కైకలూరు జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన– తెలుగుదేశం భారీ బహిరంగ సభ గురించి తెలుగుదేశం నాయకులతో కలిసి చర్చించారు. ఈ నెల 28 వ. తేదీన జన సేన– తెలుగుదేశం భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు. ఈ సదర్భంగా బీవీ రావు మాట్లాడుతూ జనసేన తెలుగు దేశం పొత్తు ఏర్పడిన తర్వాత ఉమ్మడిగా ఏర్పాటు చేసిన మొట్ట మొదటి భారీ బహిరంగ సభను తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ సభకు తెలుగు జన విజయ కేతన సభగా నామకరణం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సభ తో వైసీపీ గుండెల్లో రైళ్ళు పరిగెడతాయని, దాదాపు 15 లక్షల మందితో ఈ సభ జరుగుతుందని ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా ఈ సభకు తరలివస్తున్నారని తెలిపారు. కైకలూరు నియోజకవర్గం నుంచి దాదాపు 15 వేల మందితో తాడేపల్లిగూడెం తెలుగు జన విజయకేతన సభకు జనసేన, తెలుగుదేశం నాయకులతో నియోజక వర్గ ప్రజలతో తరలి వెళదామని అన్నారు.. వైసిపి వాళ్ళు స్కూల్స్ కి సెలవులు ఇచ్చి, ఆర్టీసీ బస్సులలో స్కూల్ బస్సులలో వైసీపీ పార్టీ సభలకు బీరు, బిర్యానీ, డబ్బులు ఇచ్చి తీసుకువెళ్తున్నారని , కానీ జనసేన తెలుగుదేశం సభకు స్వచ్ఛందంగా ప్రజల తరలి వస్తున్నారని తెలియజేశారు. నియోజకవర్గం నుంచి ఆర్టీసీ బస్సులు స్కూల్ బస్సులు రానివ్వకుండా అధికార పార్టీ వారు ఇబ్బందులు పెట్టినప్పటికీ మినీ బస్సులలో ప్రైవేట్ ట్రావెల్స్‌లో కార్లలో సభకు తరలివస్తున్న మద్దతుదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణ సౌకర్యం, ఆహార సదుపాయం, త్రాగునీటి సదుపాయం , నాయకులు అందరూ కలిసి ఏర్పాటు చేసే మని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు వీరమల్లు నరసింహారావు, కైకలూరు మండలం జనసేన అధ్యక్షులు మమ్మారెడ్డి నాగమల్లేశ్వ రరావు, పెనుమత్స త్రినాధరాజు, నాగనబోయిన విజయకుమార్, జనసేన నాయకులు బొండాడ రాఘవ, తెలుగుదేశం నాయకులు వీరా బత్తిన సుధ , బుసనబోయిన కిషోర్, జనసేన తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలూరు సీటుపై పునరాలోచన చేయాలి

**ఏలూరు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల తీర్మానం**
**పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయం కోసం వేచి చూస్తున్నాం**
**2వ తేదీ తరువాత కార్యాచరణతో ముందుకు**
**భావోద్వేగానికి గురైన రెడ్డి అప్పల నాయుడు**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా ఏలూరు నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, వీర మహిళలతో నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి అప్పలనాయుడు సమావేశం నిర్వహించారు.పార్టీలకోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకున్నారు.. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు.. మీడియా సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ జనసేన టిడిపి పొత్తులో భాగంగా ఏలూరు నియోజకవర్గ సీటు తెలుగుదేశం పార్టీకి కేటాయించటంతో ఏలూరు నియోజకవర్గ జనసైనికులు అసంతృప్తికి లోనయ్యారనిఅన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయాన్ని మేము జీర్ణించుకోలేక పోతున్నామని తెలిపారు..ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులతో సహా రెడ్డి అప్పల నాయుడు కొంత భావోద్వేగానికి గురయ్యారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనే జనసేన పార్టీ అత్యధికంగా బలంగా ఉన్న నియోజకవర్గం ఏలూరు నియోజకవర్గం అని, రాష్ట్రంలో ఎవరైనా చేయించిన సర్వేలో సైతం మొదటి స్థానంలో వచ్చిన ఏలూరును మా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలుగుదేశానికి కేటాయించటం పునరాలోచన చేయాలని ఆయన కోరారు.మీ నిర్ణయం మార్చుకుని మరల ఏలూరు సీటును జనసేనకు కేటాయిస్తారని జన సైనికులు అంతా ఎదురుచూస్తున్నామని కోరారు.. అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఏలూరు అసెంబ్లీ సీట్ పై పునర్ ఆలోచన చేసి మళ్లీ జనసేనకు సీటును కేటాయించేలా చేయాలని పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, వీర మహిళలు నన్ను డిమాండ్ చేస్తున్నారని రెడ్డి అప్పల నాయుడు తెలిపారు..ఒకవేళ జనసేన తన నిర్ణయం మార్చుకోకపోతే రెడ్డి అప్పల నాయుడు నీ ఇండిపెండెంట్గా నిలబడాలని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పలువురు కార్యకర్తలు తమ నిర్ణయాన్ని మాకు తెలియజేస్తున్నానని అన్నారు.. కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకూడదు అని,ఒక 5 గురుతో కూడిన భవిష్యత్తు కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేశారు.. ఈ ఐదుగురు నిర్ణయం మీదే మా కార్యచరణ ఆధారపడి ఉంటుందన్నారు.. అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తున్న సమయంలో సైతం మా నాయకులు కార్యకర్తలు ఉద్వేగానికి లోనయ్యారని భావోద్వేగంతో తెలియజేశారు.. పవన్ కళ్యాణ్ నిర్ణయం కోసం వేచి చూస్తున్నా మన్నారు.. మీడియా సమావేశంలో ఉమ్మడి జిల్లాల ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా,నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీనరేష్, భారీ సంఖ్యలో ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# నర్సాపురం అసెంబ్లీ తెలుగుదేశానికి కేటాయించాలి



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** త్వరలో జరగబోయే ఎన్నికలలో నర్సాపురం అసెంబ్లీ టికెట్ పొత్తులో భాగంగా తెలుగుదేశానికి కేటాయించాలని ఆ పార్టీ అభిప్రాయపడింది. సోమవారం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఉన్నదని, పార్టీ నాయకులు కార్యకర్తలు పొత్తులో భాగంగా కేటాయించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆ పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ఆవిర్భావం నుండి నరసాపురంలో బలమైన శక్తిగా ఉన్నదని, మధ్యలో కొన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ, మరింతబలోపేతముగా పార్టీ అభివృద్ధి అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటాడి ఉమామహేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, పొన్నాల నాగబాబు, అధికారి అనంత రామారావు, భూపతి నరేష్ తదితరులు మాట్లాడారు.

# ప్రజా పాలన రావాలంటే టీడీపీ గెలవాలి

**నియోజక విస్తృత స్థాయి సమావేశంలో 'బొరగం'**



**బుట్టాయగూడెం,మేజర్ న్యూస్ :** వైసిపి పాలనను అంతమొందించి ప్రజా పాలనను తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ అన్నారు. క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా పాలన రావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన తెలియజేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఈనెల 28 వ తేదీన తాడేపల్లిగూడెం దగ్గర పత్తిపాడు లో జరగనున్న ఎన్నికల శంఖారావ బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం మై ఫస్ట్ ఓటర్ ఫర్ సిబిఎన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పార్లమెంట్ కోఆర్డినేటర్ దాసరి శ్యామ్ చంద్ర శేషులు మాట్లాడుతూ యువతను చైతన్యవంతులను చేసి సైకో జగన్ పాలనలో యువతకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించి యువతతో మొదటి ఓటు వేయించేలా నాయకులు కార్యకర్తలు గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వేంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పారేపల్లి రామారావు, మొగపర్తి సొంబాబు, మండల పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, సుంకవల్లి సాయికృష్ణ, నాయుడు రామకృష్ణారావు గౌడ్, పారేపల్లి నరేష్, బొబ్బరా రాజు, తెలుగుమహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, తెలుగురైతు ఉపాధ్యక్షులు ఉండవల్లి సోమసుందరం, కాల్నీడి రాంబాబు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ, తెలుగుయువత నియోజకవర్గం అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి, బిసి సెల్ రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు షేక్ సుభాని, ఎంపిటిసిలు నాలి శ్రీను, కాగితాల గణపతిరావు, ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు మడకం కన్నపరాజు, ఎస్టీ సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు మొడియం సూర్యచంద్రం, గుబ్బ రాంబాబు, చాపల చినబాబు, మడకం రామకృష్ణ, ఉపాధ్యక్షులు తెల్లం వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జీ లు సందేపూడి సాయి ప్రభాకర్, ఆకుల రాజా, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రామ్మోహన్, కోరుకొండ భద్రం, పుసులూరి%శ్రీ% అచ్యుతరావు, గద్దె సుబ్రమణ్యం, ఆకిరెడ్డి ప్రసాద్, యడ్లేపల్లి శేషగిరిరావు, ఆకుల అరుణ, ఉప్పటి వెంకట్రావు, గంగుల నాగు, గూడపాటి అరుణ్ కుమార్, తమ్మన సాంబశివరావు, పూలమోలు శివాజీ, తెల్లం సూర్యచంద్రం, కెరమ్ వెంకటేశ్వరరావు, పరుబోయిన దాము, కొండపల్లి రవి, పెద్దిన చంద్రశేఖర్ బాడిశ ముత్యాలరావు, కంకిపాటి బాబురావు, కొండ్రెడ్డి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.


## సుడిగాలి పర్యటన చేసిన టిడిపి ఇన్చార్జ్ బాబ్జి

**– 28న జరిగే సభకు పెద్ద రావాలని ఆహ్వానం**



**పెంటపాడు, మేజర్‌న్యూస్:** 28న మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పెంటపాడు మండలం పత్తిపాడు జాతీయ రహదారి వద్ద ఉమ్మడి బహిరంగ సభ సందర్భంగా జన సమీకరణలో భాగంగా తాడేపల్లిగూడెం తెలుగుదేశంపార్టీఇంచార్జి వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) , తెలుగుదేశం పార్టీ పెంటపాడు మండలం అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు పరిమెల్ల గ్రామ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పోతుల అన్నవరం , దాసరి అప్పన్న , పాతూరి రాంప్రసాదచౌదరి ,గంధం సతీష్, పసల కొండ, ముప్పిడి రమేష్ , కోడెకాళి బందారు వెంకట్రావు, అబ్బర్వర్ నక్కా చిట్టిబాబు, గొర్రెల శ్రీధర్, గాదాపు సతీష్ , కోడెకాళి బందారు వెంకట్రావు కుదుళ్ల చంద్రశేఖర్ గాదాపు సతీష్ మధు రెడ్డి దాసి విద్యాసాగర్ గ్రామ నాయకులు అచ్యుత సత్యనారాయణ, సూరి బాబు, టిరాంబాబు,టీ ఉమా, సుబ్రమణ్యం, భగవాన్, ప్రవీణ్, సి రాము,సాయి,మణికంత,శంకర్,గణేష్,ఏసూరిబాబు పాల్గొన్నారు.

## వైసిపిని ఇంటికి సాగనంపడమే లక్ష్యం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఫ్యాన్ రెక్కలు విరగ్గొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని. టిడిపి విజయానికి కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, వైసిపిని ఇంటికి సాగనంపడమే లక్ష్యంగా కృషి చేయాలని టిడిపిపరిశీలకులుపిల్లి మాణిక్యాలరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బడేటి క్యాంపు కార్యాలయంలో ఏలూరు నియోజకవర్గ స్థాయి సమావేశం టిడిపి ఏలూరు నియోజకవర్గ అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాణిక్యాలరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. దళిత, బిసి, మైనారిటీల ద్రోహి జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బడేటి చంటి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి శాయశక్తులకు కృషి చేస్తానని తెలిపారు. టిడిపి జనసేన కలసి నియోజకవర్గం అభివృద్ధికి పటిష్ట ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు నవీన్ బాబు, ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జలా బాలాజీ,పాలి ప్రసాద్,నగర అధ్యక్షులు పెదబోయిన శివప్రసాద్,రాష్ట్ర అధికార ప్రతినిధి ఉండవల్లి అనిత,డిప్యూటీ మాజీ మేయర్ చోడే వెంకటరత్నం పాల్గొన్నారు.